




భూ సమస్యలకు పరిష్కారం : కలెక్టర్

నెల్లూరు: జిల్లాలో వివిధ స్థాయిల్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఎం హరి నారాయణన్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన ఛాంబర్‌లో ఆత్మకూరు నియోజకవర్గ రెవెన్యూ సమస్యలపై ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డితో కలిసి ఆర్‌డిఓ, తహ శీల్దార్లతో కలెక్టర్ సమీక్ష చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న 'జగనన్నకు చెబుదాం', 'గడపగడపకు మన ప్రభుత్వం' వంటి కార్యక్రమాల్లో ఫిర్యాదుల రూపంలో బాధితుల నుంచి స్వీకరించిన రెవెన్యూ పరమైన అర్జీలను పరిష్కరించుటకు అన్ని విధాలా కృషి చేయాలన్నారు. ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజ కవర్గంలోని మండలాలకు నూతనంగా నియమితులైన తహశీల్దార్ కూడా వివిధ స్థాయిల్లో ఉన్న భూ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఆత్మకూరు ఆర్‌డిఓ మధులత తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్

'వేమిరెడ్డి'కి టిడిపి రెడ్ కార్పెట్..!

వైసిపి జిల్లా అధ్యక్ష పదవి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి టిడిపి రెడ్ కార్పెట్ పరిచింది. ఆపార్టీ జిల్లా అగ్రనేతలు గురువారం మాగుంట లేవుట్‌లోని ఆయన నివాసానికి వెళ్లి పార్టీలోకి రావాలని ఆహ్వానం పలికారు. అందుకు వేమిరెడ్డి సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది. అతి త్వరలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీలో చేరనున్నారు. నెల్లూరు నగరం వేదికగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. జిల్లా వ్యాపితంగా భారీ స్థాయిలో వైసిపి నేతలను తనవైపు తిప్పుకునేలా వేమిరెడ్డి వ్యూహ్య రచన చేస్తున్నారు. బాబు సమయం ఇవ్వడాన్ని బట్టి వారం రోజుల్లో వేమిరెడ్డి టిడిపి తీర్థం పుచ్చుకోనున్నారు. టిడిపి అగ్రనేతలతో వేమిరెడ్డి గంట పాటు చర్చలు జరిపారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని తమ పార్టీలోకి ఆహ్వానించామని, అందుకు సానుకూలంగా స్పందించారని టిడిపినేతలు తెలిపారు.

-ఆహ్వానం పలికిన అగ్రనేతలు
-టిడిపిలో చేరిక లాంఛనీయమే
-త్వరలో బాబు రాక, భారీ బహిరంగ సభ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి టిడిపిలో చేరడం దాదాపు ఖరారైంది. బుధవారం వైసిపికి రాజీనామా చేసిన ఆయనకు పెద్దఎత్తున సంఘీభావం ప్రకటిస్తున్నారు. టిడిపి నేతలు ఆయన ఇంటికి క్యూ కడుతున్నారు. గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, మాజీ మంత్రి పి.నారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌తో టిడిపి ముఖ్యనేతలు మాగుంట లేవుట్‌లోని ఆయన నివాసానికి చేరుకున్నారు. ఆందరి నేతలకు సాధరంగా స్వాగతం పలికారు. అందరు నేతలు ఆయనకు శాలువాలు కప్పి పుష్పగుచ్చాలిచ్చారు. సుమారు గంటపాటు టిడిపి నేతలతో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేకంగా భేటి అయ్యారు. పలు విషయాలపై చర్చించినట్లు తెలిసింది. వైసిపిలో తనకు సరైన గౌరవం ఇవ్వలేదని, టిడిపిలో తనకు గౌరవం ఇస్తేచాలని వేమిరెడ్డి కోరినట్లు తెలిపారు. పార్టీలో మీకు మంచిగౌరవం ఉంటుందని, పార్టీ పెద్దగా చూస్తామని, వైసిపిలో ఉన్న స్థానానికి మంచి గౌరవం టిడిపిలో ఉంటుందని నాయకులు భరోసా ఇచ్చారని తెలిపారు. జిల్లా వ్యాపితంగా తనతో వచ్చే నేతలు ఎవరో చూస్తున్నానని, జాబితా సిద్ధమైన తరువాత నెల్లూరులో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి, చంద్రబాబునాయుడు సమక్షంలో పార్టీలో చేరాలని తన అభిప్రాయం చెప్పారని సమాచారం. తప్పకుండా తేదీ చెబితే బాబు వస్తారని, విఆర్‌సి మైదానం లేదా వేణుగోపాలస్వామి కాలేజీ ప్రాంగణం ఎక్కడైనా సభ ఏర్పాట్లు చేస్తే అందరూ కలిసి సభను విజయవంతం చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. వేమిరెడ్డిని కలిసిన వారిలో నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మాజీ మంత్రి టి.రమేష్‌రెడ్డి, మాజీ ఎంఎల్‌ఎలు పాశం సునీల్‌కుమార్, కురుగుండ్ల రామకృష్ణ, పార్టీ నేతలు కావ్య కృష్ణారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, మాలేపాటి సుబ్బానాయుడు, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి డాక్టర్ జెడ్ శివప్రసాద్, తదితరులున్నారు. వేమిరెడ్డిని కలవడానికి జిల్లా వ్యాపితంగా టిడిపి నేతలు పెద్దఎత్తున తరలొచ్చారు. టిడిపి నేతలు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయం నుంచి విపిఆర్ నివాసం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.



వేమిరెడ్డికి సంఘీభావం తెలుపుతోన్న టిడిపి నేతలు, కార్యకర్తలు



వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కలిసిన టిడిపి నేతలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, బీద రవిచంద్ర, పి. నారాయణ

వేమిరెడ్డికి టిడిపి స్వాగతం పలుకుతోంది..!

వైసిపికి రాజీనామా చేసిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి టిడిపి సాధర స్వాగతం పలుకుతోందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర అన్నారు. వేమిరెడ్డిని కలిసిన అనంతరం సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పి. నారాయణతో కలిసి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర భవిష్యత్తు కోసం సమర్థవంతమైన నేత చంద్రబాబునాయుడు నాయకత్వంలో పనిచేయాలని ఆయనను కోరామన్నారు. త్వరలో మంచి నిర్ణయం ప్రకటిస్తామని ఆయన చెప్పారని తెలిపారు. ఆయన రాక కోసం టిడిపి ఎదురుచూస్తుందని, 1994 ఎన్నికల్లో నెల్లూరు జిల్లాలో టిడిపి సృష్టించిన ప్రభంజనాన్ని మళ్లీ 2024లో ఎన్నికల్లో పునరావృతం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



పటిష్టంగా పది, ఇంటర్ పరీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో ప్రశాంత వాతావరణంలో 10వ తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షలను పటిష్టంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్ వీడియో కాన్ఫరెన్స్‌లో ఉన్నతాధికారులకు వివరించారు. గురు వారం విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, విద్యా శాఖ పిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్, విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్, ఇంటర్ విద్య కమిషనర్ సెక్రటేరియట్ నుంచి 10 వ తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ హరి నారాయణన్ పాల్గొన్నారు. ఆర్ఐఒ శ్రీనివాసులు, డిఈఒ రామారావు , ఒకేషనర్ విద్యా అధికారి వర ప్రసాద్, డిఎంఅండ్ హెచ్ఓ డాక్టరు పెంచలయ్య , డిఎస్‌పి శ్రీనివాస రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్, ఆర్‌టిసి డివిఎం చిరంజీవి ఉన్నారు.

వైసిపికి జయరామిరెడ్డి రాజీనామా

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ : నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని కోడూరుపాడు గ్రామానికి చెందిన కీలక నేత గంగి జయరామిరెడ్డి వైసిపికి రాజీనామా చేశారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆనం విజయ్ కుమార్ రెడ్డికి ముఖ్య అనుచరుడిగా జయరామ్ రెడ్డి ఉన్నారు. కొత్త కాలువ సమీపంలోని అశోక్ నగర్ లో నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వెల్లడించారు. గత 20 ఏళ్లుగా తన రాజకీయాల్లో ఉన్నానని, వైసిపిలో నేతలు, కార్యకర్తలకు కనీస గుర్తింపు గౌరవం లేకుండా పోయిం దన్నారు. రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికే ఆ పరిస్థితి ఏర్పడిం దన్నారు.వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్న లక్ష్యంతో తాను వైసిపికి రాజీనామా చేసినట్లు తెలిపారు. మార్చి 2 సభ ఏర్పాటు చేసి టిడిపిలో చేరుతామన్నారు.

పంటలకు కనీస మద్దతు ధర చట్టం తేవాలి

సిఐటియు, రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు

ప్రజాశక్తి-నెల్లూరు : రైతు ఆరు గాలం కష్టపడి పండించిన పంటలకు కనీస మద్దతు ధర అమలు చేసేందుకు అవసరమైన చట్టాన్ని తీసుకు రావాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని సిఐటియు, రైతు, కౌలు, వ్యవసాయ కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగంతో శుభకరణ్ అనే యువ రైతు మృతికి కారణమైన హర్యాన ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ, గురువారం నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద సిఐటియు, రైతు, కౌలు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని ప్రయత్నించిన నల్ల చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో పంటలకు కనీస మద్దతు ధర అమలు చేసేందుకు చట్టాన్ని అమలు చేస్తామంటూ గతంలో ఏడాది పాటు రైతులు ఉద్యమం చేసిన సమయంలో ప్రధాని నరేంద్ర మోడి ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో రైతులు తాము పండించిన పంటకు కనీస ధర అమలు చేసే చట్టాన్ని సాధిం చుకొనేందుకు చేపట్టిన ఉద్యమంలో పాల్గొనేందుకు వెళ్తున్న రైతులపై హర్యానా ప్రభుత్వం దాడులకు పాల్పడిందన్నారు. ఈ దాడుల్లో శుభకరణ్ (21) ఏళ్ల యువ రైతు మృతిచెందారని, మరో 25 మందికి గాయాలయ్యాయన్నారు. అనంతరం సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 18న కేంద్ర మంత్రులతో జరిపిన చర్చలు విఫలం కావడంతో రైతులు చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రైతాంగం చేపట్టాల్సి వచ్చిందన్నారు. రైతులను అడ్డుకునేందుకు పోలీసులు యత్నించడంతో పోలీసులు దాడి చేసి ఓ రైతు నిండు ప్రాణాన్ని బలిగొన్నారు. రైతులపై హర్యానా ప్రభుత్వ దాష్టీకాన్ని జిల్లాలోని రైతు, కౌలు, వ్యవసాయ కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. యువ రైతు మరణానికి తీవ్ర సంతాపం తెలిపారు. నిరసన కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు ఎం. సుధాకర్, ఎం.రాజు ఉన్నారు.



నెల్లూరులో నిరసన తెలుపుతున్న దృశ్యం

తోటపల్లిగూడూరు : రైతులపై బిజెపి ప్రభుత్వ దాష్టీకాన్ని ఖండిస్తూ మండలం నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గురువారం కొవ్వొత్తుల ర్యాలీ జరిగింది. ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా మాట్లాడుతూ కనీస మద్దతు ధర కావాలని కోరడమే నేరమన్నట్లు హర్యానా బిజెపి ప్రభుత్వం రైతు ఉద్యమంపై ఉక్కు పాదం మోపడం అమానుషమన్నారు. రైతులు చేస్తున్న పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతు ఇస్తున్నదని సంఘీభావాన్ని ప్రకటించారు. నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాసిన పరశురామ్, సహాయ కార్యదర్శి ఏ గోపి, బాషా, శేషయ్య, శీను, రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులు జయమ్మ, తులసమ్మ, తదితరులు పాల్గొన్నారు.



కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తు దృశ్యం

వైసిపి పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం : కాంగ్రెస్

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వ పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసన కార్యక్రమాలు చేపడితే వాటిని భగ్నం చేస్తూ, నిరసన కార్యక్రమాలకు హాజరైయ్యేందుకు వెళ్తున్న వారిని గృహ నిర్భందం చేయడం చేస్తున్నారని, ఇది దుర్మార్గమైన చర్య అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు.దేవకుమార్ రెడ్డి విమర్శించారు. గురువారం పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల్ ఆధ్వర్యంలో మెగా డిఎస్‌సి నిరసిస్తూ చలో సెక్రటేరియర్ కార్యక్రమానికి వియజవాడకు బయలుదేరిన ఆయన్ను బాలాజీనగర్ పోలీసులు నోటీసులు అందజేసి గృహ నిర్బంధం చేశారు. ఆయన మీడియాతో మాట్లా డుతూ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న కాంగ్రెస్ శ్రేణులు హౌస్ అరెస్టులో భాగంగా జిల్లాలో కూడా పెద్ద ఎత్తున జరగడం చూస్తుంటే అధికార వైసీపీ అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ వల్ల ఓటమి భయం కనిపిస్తుందని ఏద్దేవా చేశారు.

అడహక్ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక ఎపి ఎన్‌జిఒస్ భవనంలో ఎపి గ్రామ వార్డు సచివాలయ ఆరోగ్య కార్యదర్శుల (మహిళా ఆరోగ్య కార్యకర్తల) అడహక్ సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక జరిగింది. గురువారం నిర్వహించిన ఈ ఎన్నిక కార్యక్రమానికి గ్రామ వార్డు సచివాలయ ఆరోగ్య కార్యదర్శులు అధిక సంఖ్యలో హాజరై కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ ఎన్నికకు అధికారిగా ఎపిఎన్‌జిఒస్ అసోసియే షన్ జిల్లా సంయుక్త కార్యదర్శి ఈదురు విజయకుమార్, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా ఎపిఎన్‌జిఒస్ నగర కోశాధికారి కె సురే ష్ బాబు వ్యవహరించారు. ఎన్నికల అబ్జర్వర్‌గా ఎపిఎన్‌జిఒస్ జిల్లా ఉపాధ్యక్షులు ఈదురు కరుణమ్మ వ్యవహరించారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా అధ్యక్షులుగా కెఉమా,సహాధ్యక్షులుగా పి ఉమా, ఉపాధ్యక్షులుగా రజని, అపర్ణ, జి.శీనమ్మ, పి .నాగేశ్వరి, బి.కవిత జిల్లా కార్యదర్శిగా టి.రాధ,ఆర్గనైజింగ్ కార్యదర్శిగా చాముండేశ్వరి,సంయుక్త కార్య దర్శులుగా జ్యోతి,వై సుభాషిణి, ఎం.సరిత, జి.ఉమాదేవి,భవానీ జిల్లా కోశాధి కారిగా ఎం. అమరావతి ఎన్నికైనట్లు వెల్లడించారు.

వధూవరులకు 'ఇంటూరి' శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని జనార్ధనకాలనీలో చుండూరి కుమార్ ధనలక్ష్మి కుమారుడు రమణయ్య వివాహ కార్యక్రమానికి హాజరైన కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు వధూవరులకు అభినందనలు తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, నాయకులు షేక్ రూబీ, షేక్ ఫిరోజ్ ఉన్నం వీరాస్వామి, ముప్పవరపు వేణు ఉన్నారు.

మౌలానా అబుల్ కలాంకు నివాళి

కందుకూరు : కందుకూరు పట్టణ వైసిపి ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం వర్ధంతి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి యువ నాయకులు రహీం మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలకమైన పాత్ర పోషించి భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహానీయుడు అబుల్ కలాం అని అన్నారు, స్వాతంత్రం అనంతరం ఏర్పడిన మొదటి ప్రభుత్వంలో సుదీర్ఘంగా 11 సంవత్సరాల పాటు విద్యాశాఖ మంత్రిగా సేవలను అందించారు. ఆనాడు విద్యారంగంలో అనేక మార్పులకు నాంది పలికి భారతదేశ విద్యా వ్యవస్థను సమూలంగా భవిష్యత్తు తరాలకు అందుబాటులోకి తెచ్చిన మహోన్నత వ్యక్తి కలాం అని అన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు అయ్యన్న, మహిళా నాయకురాలు ఆదిలక్ష్మి, నయీమ్ భాష, సుల్తాన్, అబ్దుల్ నబీ, రెహమాన్, డాక్టర్ రాయ్, ముక్తార్, పాల్గొన్నారు.

కందుకూరులో అడుగు పెట్టని 'అరవింద'

పోటీపై ఆసక్తి లేదని ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కఠారి అరవింద యాదవ్ ఇంతవరకు నియోజకవర్గంలో అడుగు పెట్టకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈనెల 16న వైసిపి అధిష్టానం కందుకూరు నియోజకవర్గం సమన్వయకర్తగా అరవింద యాదవ్‌ను నియమించింది. నియామకం జరిగి దాదాపు వారం రోజులు కావస్తున్నప్పటికీ ఆమె ఇంకా కందుకూరుకి రాలేదు. అరవింద యాదవ్ నివాసం చెన్నై. ఆమె తండ్రి వంకి పెంచలయ్య గూడూరులో నివసిస్తారు. గూడూరు ప్రాంతంలోని ఆదిశంకరా విద్యాసంస్థలకు తండ్రీ కూతుళ్లు యజమానులు. సాధారణంగా ఎవరైనా తమకు పార్టీ సమన్వయకర్త పదవో, శాసనసభ అభ్యర్థిత్వమో అధిష్టానం ప్రకటిస్తే ఒకటి రెండు రోజుల్లో కార్యస్థానానికి చేరుకుంటారు. అరవింద యాదవ్ విషయంలో అలా జరగలేదు. అసలు ఆమె ఫోను నెంబర్ పాత్రికేయులకు అందుబాటులో లేదు. ఆమె తండ్రి పెంచలయ్య యాదవ్ ఫోన్ నెంబరు మాత్రమే పాత్రికేయులకు తెలుసు. ఆయన ఫోన్ కాల్స్ కు కొన్నిసార్లు మాత్రమే ప్రతిస్పందిస్తారు. వంకి పెంచలయ్య ఫోన్ కాల్స్ కు పెద్దగా ప్రతిస్పందించకపోవడంతో నియోజకవర్గంలో పలురకాల పుకార్లు చెల్లరేగుతున్నాయి. కఠారి అరవింద్ యాదవ్‌కు కందుకూరు నుంచి పోటీ చేయడం పట్ల పెద్దగా ఆసక్తి లేదనేది ఈ పుకార్లలో ఒకటి. నాలుగు రోజులుగా నియోజకవర్గంలో ఈ పుకార్లు పెద్ద ఎత్తున షికార్లు చేస్తున్నాయి. దానికి తోడు కందుకూరులో అరవింద యాదవ్ కార్యాలయం కూడా ఇంతవరకు పెట్టలేదు. దీంతో అరవింద యాదవ్ సొంత సామాజిక వర్గీలలోనే ఉత్సాహం సన్నగిల్లుతోంది. మరోవైపు వంకి పెంచలయ్య పై తెలుగుదేశం వర్గీయులు ఆర్థికపరమైన ఆరోపణలు గుప్పిస్తున్నారు. గతంలో ప్రజల నుండి డబ్బులు సేకరించి బోర్డు తిప్పేసి దగా చేసిన సిరి గోల్డ్ కంపెనీ వెనుక వంకి పెంచలయ్య పరోక్షహస్తం ఉందనే ఆరోపణలు చెల్లరేగుతున్నాయి.



కఠారి అరవింద



వంకి పెంచలయ్య

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సామాజిక భద్రత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని స్టేట్ బ్యాంక్ మేనేజర్ కె.నరేష్ బాబు తెలిపారు. మండలంలోని రోల్లపాడు లింగపాలెం బుధవారం రాత్రి వలేటివారిపాలెం స్టేటా బ్యాంక్ ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత ప్రదర్శన జరిగింది. జీరోఖాతాలు, బంగారు రుణాలు తదితర పథకాలపై కళాజాత బృందం సభ్యులు పాటలు, మ్యూజిక్ ద్వారా అవగాహన కల్పించారు. మేనేజర్ నరేష్ బాబు, డిప్యూటీ మేనేజర్ పి. సుబ్బారావు, ఎపీఎస్ కొండయ్య, కళాజాత బం దం సభ్యులు వినోద్, చిరం జీవి, డ్వాక్రా మహిళలు, రైతులు పాల్గొన్నారు.



జనసేనలో పలువురు చేరిక

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ : వర బన్నీ ఆధ్వర్యంలో దాదాపుగా 30 మంది విద్యార్థులు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ కార్యాలయంలో గురువారం ఆ పార్టీలో చేరారు. జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జనసేన యువ నాయకులు బన్నీ, వర,కేశవా, హేమచంద్ర యాదవ్, ప్రశాంత్ గౌడ్,మౌనిష్ పాల్గొన్నారు.

జనసేన కార్యాలయం ప్రారంభం

గుడ్లూరు : జనసేన కార్యాలయాన్ని గుడ్లూరులోని ఒడియ రాజుల పాలెంలో గురువారం లాంఛనంగా ప్రారంభించారు. జనసేన జిల్లా నాయకులు దేవుళ్ల భాస్కరు రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. నాయకులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వాన్ని ఓడించడమే కర్తవ్యం గా కార్యకర్తలు పనిచేయాలన్నారు. జనసేన మహిళా సంఘం నాయకురాలు ప్రవల్లిక మాట్లాడారు. ఆనంది చలపతి మూలగిరి శ్రీనివాసులు ఉన్నారు.

'ఇంటూరి' ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలందరూ బలంగా కోరుకుంటున్నారని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్ర మంలో భాగంగా, పట్టణంలోని 2 వ వార్డు ఉర్దూ స్కూల్ ప్రాంతంలో గురువారం ఆయన ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు షేక్ నాగూర్ వార్డు నాయకులు కూనం నరేంద్ర, యర్రా ముసలయ్య, మల్లికార్జున, ఖాదర్ బాషా, రఘు, నాగూర్ బాబు, మస్తాన్ వలీ, నాగరాజు లక్ష్మణ్ పువ్వాడి వెంకాయమ్మ, రావి కోటేశ్వరమ్మ, మయూరి, మస్తాన్ భాష, మున్సూర్, పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, ముచ్చు వేణు, షేక్ సలాం, కల్లూరి వెంకటేశ్వర్లు, గుమ్మ శివ, ఓరుగంటి రామ్మూర్తి, కాకుమాని మాల్యాద్రి, దాసరి ప్రమోద్, కాలేషా, రియాజ్, ఫాజిల్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.




చోరీలపై సమగ్ర దర్యాప్తు

తోటపల్లి గూడూరు : మండలంలోని మండలం ఇస్కు పాలెంలోని మూడు ఇళ్లలో ఇటీవల చోరీలు జరిగాయి.ఆ చోరీల వెనుక సిమెంట్ రోడ్డు నిర్మాణం పనుల కోసం వచ్చిన కూలీల హస్తం వున్నట్లు తెలిసింది. ఇసకపాలెం శివారులోని ఇంగిలేల రాజేశ్వరమ్మ నెల్లూరు వెళ్ళివున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తు లు ఇంటి తాళాలు, బీ రువా తాళాలు పగులగొట్టి రూ. 11 వేలు నగదు, 10 సవర్ల బంగారు ఆ భరణాలు చోరీ చేశారు. రెం డు రోజుల క్రితం అదే గ్రామంలో కో సూరు నారాయణ దుకాణంలో, దా నికి అనుకొనివున్న జంజం సుమతి దుకాణంలో చోరీలు జరిగాయి.సుమతి దుకా ణంలో జరిగిన చోరీ వెనుక సీసీ రోడ్డు ని ర్మాణం పనుల కోసం వచ్చిన కూలీల హస్తం వున్నట్లు నిర్ధారణ అయింది. ఈ నేప థ్యంలో రాజేశ్వరమ్మ ఇంట్లో, నారాయణ దుకాణంలో జరిగిన చో రీల్లో కూడా సీసీ రోడ్డు నిర్మాణం ప నుల కోసం వచ్చిన కూలీల ప్రమే యం వుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు.

మధ్యాహ్న భోజన కార్మికురాలిని తొలగించడం అన్యాయం

ప్రజాశక్తి -రాపూరు : మండలం జోరేపల్లి గ్రామ ఎస్‌సి కాలనీలోని ఎంపీపీ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికురాలు గత 20 ఏళ్ల నుంచి విద్యార్థులకు మధ్యాహ్నం పెడుతున్నారు అయితే భోజన కార్మికురాలు పారీ ఉష ను ఎంఈఓ శ్రీనివసులు అకారణంగా తొలగించారు. ఈ చర్యను ఖండిస్తూ సిఐటియు రాపూర్ కమిటీ నాయకులు పి శ్రీనివాసులు గురువారం ఎంఇఒ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. దళిత మహిళపై నిరంకుశంగా వ్యవహరిస్తున్న ఎంఈఓ శ్రీనివాసులు వైఖరి మార్చుకోవాలన్నారు. హెడ్మాస్టర్ షేక్ రియాజ్ ఎలాంటి నోటీస్ కూడా ఇవ్వకుండా తొలగించడం మంచిది కాదన్నారు. సిఐటియు కార్యదర్శి ప్రమీలమ్మ సిఐటియు అధ్యక్షులు రాఘవయ్య ఉన్నారు.





అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని కోడూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాలలో గురువారం అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. జిల్లా కోఆర్డినేటర్ టి హేమలత, ప్రిన్సిపాల్ సిహెచ్ ఎ స్తేరమ్మ, కళాశాల ఉపాధ్యాయ విద్యార్థి బందం, స్థానిక నేత ఆగాల శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ టి ఎస్తేరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కోఆర్డినేటర్ మాట్లా డుతూ కళాశాలలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు అభినం దనీయమన్నారు. ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మ సేవలను కొనియాడారు. ఆయా కళాశాలల ప్రిన్సిపా ల్స్ కె. జయలక్ష్మి, సిహెచ్ సుజాత, కే భారతి ఎస్ సుమతమ్మ బి శైలజ కుమారి, కే పద్మావతి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ముక్కంటి నరసింహులు, వైస్ చైర్మన్ ముక్కంటి శ్రీనివాసులు, బాలికల తల్లిదండ్రులు, పాఠశాల, కళాశాల బాలికలు పాల్గొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ఎం ప్రేమావతి నిర్వహించారు.

'వేమిరెడ్డి'ని కలిసిన 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు : ఇటీవల వైసిపికి రాజీనామా చేసిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని నెల్లూరులోని ఆయన నివాసంలో కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నేతలతో నాగేశ్వరరావు కలిసివెళ్లి, వేమిరెడ్డిని శాలువాతో సత్కరించి మద్దతు తెలిపారు. అనంతరం పార్టీ నేతలు ఒక్కొక్కరిని పరిచయం చేశారు. నియోజకవర్గంలోని తాజా పరిస్థితులపై కొద్దిసేపు చర్చించుకున్నారు. ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, జనిగర్ల నాగరాజు, నార్నే రోశయ్య, మాదాల లక్ష్మీనరసింహం, పలువురు రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ, మండల కమిటీల నాయకులు హాజరయ్యారు.



వలంటీర్లకు సేవా పురస్కారాలు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు 7వ సచివాలయం తూర్పు వడ్డి పాలెం నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సూచనలు మేరకు ప్రభుత్వం వాలెంటీర్లు కు అందిస్తున్న సేవా పురస్కారాల్లో ప్రధానమైన సేవా వజ్రకు ఎంపికైన ఉచ్చులూరి తిరుపాలు కు గోల్డ్ మెడల్, బ్యాడ్జ్,సేవా పత్రం అందజేసి సన్మానించారు.మున్సిపల్ కమిషనర్ కె.వి.కష్ణారెడ్డి హాజరై మాట్లాడారు. జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ మాట్లాడారు. సీనియర్ నేత దాసరి మాల్యాద్రి, సచివాలయం కన్వీనర్లు దాసరి బాలాజీ, వెలిచర్ల రమాదేవి, సూపర్ వైజర్ యస్. ఎ కార్తీక్, అజయ్, సచివాలయం అడ్మిన్ సెక్రటరీలు చేవూరి సురేంద్ర,దర్శి నారాయణ, ఎనిపల నవీన్, నాయకులు సాధు మాధవరావు, తన్నీరు రమేష్ ఉన్నారు.

మద్యం బాటిళ్లు పట్టివేత

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : బైక్‌పై అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను ఎస్ఐ బాల మహేందర్‌నాయక్ తమ సిబ్బందితో కలిసి గురువారం పట్టుకున్నారు. ఈ ఘటనలో లింగసముద్రం మండలం, బుర్రారెడ్డి పాలెం గ్రామానికి చెందిన వెన్నపూస వెంకటేశ్వర్లు మూడు చక్రాల బైక్‌పై 190 మద్యం బాటిళ్లను తీసుకెళ్తున్నారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ బాల మహేందర్ నాయక్ అతన్ని అదుపులోకి తీసుకున్నారు. మద్యం బాటిళ్లను అదుపులోకి తీసుకున్నారు. నిందితున్ని కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్ఐ



పొగాకు రైతులకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు రెండో పొగాకు వేలం కేంద్రం పరిధిలోని సింగమనేనిపల్లెలో ప్రస్తుతం జరుగుతున్న పంట కాలానికి సంబంధించి ఉత్పత్తి, ఆకు రెలుచుట ,క్యూరింగు, గ్రేడింగ్ ,బేల్లుకట్టటం తదితర విషయాల గురించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడానికి వేలం నిర్వహణాధికారి రాజ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో క్షేత్ర దినోత్సవం గురువారం జరిగింది. సి టి ఆర్ ఐ, ఐటిసి,జీపీఐ, ప్రతి నిధులు హాజరయ్యారు. వేలం నిర్వహణ అధికారి రాజ గోపాలరెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది 2023-24 పంట కాలానికి గానూ గ్రామంలో నెలలో పొటాషియం ని కరిగించే బ్యాక్టీరియా గురుంచి గమనించడానికి ట్రయిల్ ప్లాట్ గా తీసుకున్నట్లు తెలిపారు. ఫీల్డ్ ఆఫీసర్ హర్ష , ఐటిసి మేనేజర్ వెంకటరావు మాట్లాడారు. సిటి ఆర్ ఐ ప్రతినిధి దివ్య ,పిఎస్ఎస్ కంపెనీ మేనేజర్ రామాంజనేయలులు, జిపిఐ మేనేజర్ యు. శ్రీనివాస్ పొగాకు బోర్డు సిబ్బంది ఉన్నారు.



విలేకరిపై దాడి అమానుషం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: మీడియాపై అధికారంలో ఉండే వైసిపి పార్టీ నేరుగా దాడులకు సిద్ధపడడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నది ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రామ్ భూపాల్ పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు సిపిఎం కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడు తూ మొన్న అనంతపురంలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్‌పై, నిన్న కర్నూల్ లో ఈనాడు పత్రిక కార్యాలయంపై చేసినటువంటి దాడులు ఇది ప్రజాస్వామ్యంలో సహించరానివన్నారు. ఏ పార్టీ ఎవరు కూడా ఇలాంటి చర్యలు అంగీకరించకూడదన్నారు. అందులో అధికారంలో ఉన్న పార్టీ ఈ రకంగా తెగ పడితే దానికి ప్రజాస్వామ్యానికి లేదా పత్రిక స్వేచ్ఛకు విలువ ఇవ్వనట్లు కాదని డిమాండ్ చేస్తున్నామన్నారు. అనంతపురం, కర్నూల్లో జరిగినటువంటి పత్రికా కార్యాలయాల మీద విలేకర్లపై జరిగిన దాడులు చేసిన వాళ్లను కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. దేశంలో ఢిల్లీ పరిసరాలలో జరుగుతున్నటువంటి రైతుల ఆందోళన ఒక చారిత్రాత్మకమన్నారు. గతంలో రెండు సంవత్సరాల క్రితం పెద్ద ఎత్తున ఆందోళనలు చేసి కొన్ని డిమాండ్లను ప్రభుత్వం అంగీకరింపచేసిందన్నారు. ఆ డిమాండ్లను అమలు చేయమని మళ్లీ తిరిగి ఢిల్లీ పరిసరాలలో రైతులు నిరసన చేయడానికి వస్తే శత్రు సైనికులు లాగనో, లేదా ఉగ్రవాదుల్లాగా మొత్తం జాతీయ రహదారులను దిగ్బంధం చేసి పెద్ద ఎత్తున ఆ రోడ్లలోకి మనుషులు తిరగడానికి వస్తువుల రాకుండా వీలు లేకుండా అత్యంత కఠినమైన పద్ధతుల్లో ఈరోజు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. మోడీకి మద్దతిస్తున్నటువంటి మూడు పార్టీలు తెలుగుదేశం, జనసేన, వైసీపీ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, జిల్లా కౌలు రైతు సంఘం ఉపాధ్యక్షులు గంట లక్ష్మీపతి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సందాని, సిపిఎం నాయకులు ఎం. నాగేంద్ర, కృష్ణ ప్రసాద్, కష్టమోహన్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూపాల్

వైసిపి నుంచి టిడిపిలోకి భారీ చేరికలు

ప్రజాశక్తి-కావలి

పట్టణంలోని పాతూరుకు చెందిన యువత, వైసీపీ నాయకులు జనిగర్ల మనోహర్ ఆధ్వర్యంలో టీడీపీ నేత దలవకూరి శ్రీనివాసులు సమక్షంలో వైసీపీని వీడి భారీగా తెలుగుదేశం పార్టీలో చేరారు.ఎమ్మెల్యే అడ్డా అయిన పాతూరు ప్రాంతంలోని 5, 6, 7 వార్డులకు సంబంధించి తరలి వచ్చిన యువతను చూసిన కావ్య క్రిష్ణారెడ్డి పాతూరు కదిలివచ్చిందని, ఇక టీడీపీ విజయం ఖాయమని ప్రతి ఒక్కరూ సైనికులుగా పనిచేయాలని కోరారు.పార్టీలో చేరిన పాతూరు వాసులకు క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.. ఈ కురుక్షేత్ర సంగ్రామంలో ప్రతి ఒక్కరూ సైనికుల్లా పోరాడి గెలిపించాలన్నారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని వీడిన 33వ వార్డు వైసీపీ నేత

కావలి పట్టణం 33వ వార్డుకు చెందిన వైసీపీ నేత ఘట్టం శ్రీను వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు జ్వాలా చంద్ర శేఖర్, జ్వాలా సుబ్రహ్మణ్యం, కర్నాటి వెంకట సుబ్బారావు, పట్నం శివ, ఘట్టం సుబ్బారావు, శ్రీహరి, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-కావలి:ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కావలి ఉమెన్ ఫోర్స్ " పిలుపునిస్తోందని సభ్యులు సి. శారద పిలుపునిచ్చారు. "పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు..పర్యావరణ పరిరక్షణ ప్రతిపౌరుని బాధ్యత.. అడవులకు నిర్వచనాన్ని 'కార్పొరేట్లకు అనుగుణంగా ' కేంద్రప్రభుత్వం మార్చే ప్రయత్నానికి బ్రేక్ వేసేవిధంగా అత్యున్నత న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులివ్వడం పర్యావరణ ప్రేమికులకు ఊరటనిచ్చిందని కావలి ఉమెన్స్ ఫోర్స్ సభ్యులు వ్యాఖ్యానించారు. కేంద్రప్రభుత్వ గణాంకాల ప్రకారమే 1951 నుండి1975 వరకు దేశవ్యాప్తంగా నలభై లక్షల హెక్టార్ల అటవీభూమి ఆక్రమణకు గురవడంతో 1980లో భారత అటవీ సంరక్షణా చట్టాన్ని ఆమోదించగా, 1981- 2022 మధ్య అటవీ నిర్మూలన పది శాతంతగ్గిందన్నారు. భుత్వ అటవీ సవరణ ప్రతిపాదనలను అత్యున్నత న్యాయస్థానం పూర్తిగా కొట్టివేసి , అటవీ భూములను కాపాడాలన్నారు. ఇప్పటికే భూతాపం పెరిగి మంచు కొండలు కరిగి సముద్రాల్లోకి నీరు చేరి సముద్రమట్టాలు పెరుగుతూ భయోత్పాదం కలిగిస్తుంటే " ప్రతి పదిమంది పది మొక్కలు నాటి పెంచడాన్ని కర్తవ్యంగా చేపట్టాలని " కావలి ఉమెన్ ఫోర్స్ " పిలుపు నిస్తోందని సభ్యులు సి. శారద, ఫాతిమా , నూర్జహాన్ , సుజాత , లావణ్య తదితరులు తెలిపారు.

'పల్స్ పోలియో'ను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-వరికుంటపాడు

స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎం ఎల్ హెచ్ పి లు, ఆరోగ్య పర్యవేక్షకులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ మండలంలో మార్చి 3,4,5 తేదీలలో జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాన్ని సిబ్బంది బాధ్యతగా పనిచేసి నూరు శాతం సాధించాలని మండల వైద్య అధికారిని కరిష్మా అన్నారు. కార్యక్రమ నిర్వహణకు నియమించిన సిబ్బంది సమయపాలనతో పనిచేయాలన్నారు. మండలంలో 2800 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయాలన్నారు. రూట్ లుగా విభజించి 38 పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసి 108 మంది సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. తల్లిదండ్రులు సున్నా నుండి ఐదు సంవత్సరాలు నిండి ఉన్న ప్రతి చిన్నారికీ చుక్కలు వేయించాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి

మార్చి 3వ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంపై ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలకు గండిపాలెం వైద్యాధికారులు డాక్టర్ శివ కల్పన వినీత శిక్షణిచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చేనెల 3,4,5 తేదీలలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి రోజు బూత్ కార్యక్రమం రెండవ రోజు గృహ సందర్శనలు చేయడం జరుగుతుందని తెలిపారు. మండలం మొత్తమ్మీద 0-5 ఇయర్స్ చిన్నారులు 3451 మందికి 52 పోలియో కేంద్రాలలో పోలియో చుక్కలు వేయుటకు లక్ష్యంగా నిర్ణయించుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య విద్యాధికారి కలసిపాటి వెంకటసుబ్బయ్య, సిహెచ్ఓ శివకుమారి, పర్యవేక్షకులు అంకమ్మ, చెన్నయ్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఈటెక్నో పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-కావలి: పట్టణంలోని వెంగళరావు నగరంలోని నలంద ఈ టెక్నో పాఠశాల వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఉమాచంద్, 23, 25 వార్డుల కౌన్సిలర్లు వెంకటేశ్వర రెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమాచంద్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కష్టపడి చదువుకుని మంచిఉన్నతమైన స్థానంలో నిలిచి తల్లిదండ్రులకు, పాఠశాలకు కావలి పట్టణానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో చైర్మెన్ ఎండి మజహర్, ప్రిన్సిపల్ ఫరిదా బేగం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



వార్షికోత్సవంలో పాల్గొన్న విద్యార్థినులు

వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శం

ప్రజాశక్తి-కోవూరు :ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మేధస్సు నుంచి ఉద్భవించిన వలంటీర్ వ్యవస్థ నేడు దేశానికే ఆదర్శంగా మారిందని, అనేక రాష్ట్రాలు ఈ వ్యవస్థలను తమ రాష్ట్రంలో అమలు చేసేలా ముఖ్యమంత్రులు చొరవ తీసుకుంటున్నారని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్రెడ్డి కొనియాడారు. కోవూరులోని రుక్మిణి కళ్యాణ మండపంలో గురువారం వలంటీర్లకు సేవా రత్న, సేవా వజ్ర, సేవా మిత్ర పథకాలను పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు ఆయనకు రెండు కళ్లు వంటివి అన్నారు.కార్యక్రమంలో దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి, పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, శివుని నరసింహారెడ్డి, నలుబోలు సుబ్బారెడ్డి, జెడ్‌పిటిసి శ్రీలత, ఎంపీపీ పార్వతి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఎ ప్రసన్నకుమార్‌రెడ్డి

రైతు మృతికి నిరసనగా ర్యాలీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

హర్యానాలో బిజెపి ప్రభుత్వం క్రూరత్వానికి శుభకరణ్ సింగ్ అనే 21 ఏళ్ల యువరైతు బలి అయ్యాడు. మరో 25 మంది రబ్బర్ బుల్లెట్లకు గాయాలయ్యాయి. రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర(ఎం ఎస్ పి) కావాలని కోరడమే నేరమన్నట్లు హర్యానా ప్రభుత్వం రైతు ఉద్యమంపై ఉక్కు పాదం మోపడం అత్యంత శోచనీయమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు మండల కార్యదర్శి లక్కు కృష్ణ ప్రసాద్ అన్నారు. బుధవారం హర్యానాలో జరిగిన హింసాకాండకు వ్యతిరేకంగా ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి లక్కు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఇప్పటివరకు ఆ హామీలను నెరవేర్చని ప్రధాని మోడీ కేంద్ర ప్రభుత్వం దానికి నిరసనగా హర్యానా రైతులు చలో ఢిల్లీ పిలుపుమేరకు ఉద్యమం జరుగుతుంటే అక్కడ రైతులపై కేంద్ర ప్రభుత్వం దాడులను ఉదతం చేసింది. బుధవారం 21 ఏళ్ల యువ రైతు శుభకరణ్ సింగ్ మతి చెందాడు. ఆ యువ రైతు మతికి నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు నిరసన ప్రదర్శన చేస్తున్నామని అతని తెలిపారు. సంయుక్త కిసాన్ మోర్చా మండల కన్వీనర్ (న్యాయవాది) శేషారెడ్డి మాట్లాడుతూ గతంలో జరిగినటు వంటి రైతాంగ పోరాటం కొంత ఫలితంగా చీకటి చట్టాలను ఉపసంహరించుకున్నటువంటి మోడీ ప్రభుత్వం ప్రజలకు క్షమాపణ చెప్పినటు వంటి మూడో ప్రభుత్వం తన కుటిల నీతితో అప్పుడు ఇచ్చినటువంటి ఏ హామీని అమలు జరపలేదు. అమలు జరపకపోగా అంత కంటే రైతులేక ఆదాయాలను పడగొడుతూ రైతాంగానికి వ్యతిరేక చర్యలు చేప డుతూ సందర్భంలో మళ్లీ తిరిగి ఆ రోజు ఏదైతే కేంద్ర ప్రభుత్వం హామీలు ఇచ్చిం దో ఆ హామీలను అమలు నిమిత్తం ఇప్పుడు కనీస మద్దతు ధరను గ్యారెంటీ చేస్తే చట్టంచే యాలన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలివెంగయ్య మాట్లా డుతూ భారత దేశంలో గతంలో బిజెపి అధికారంలోకి రాకముందు అనేక వాగ్దానాలు చేసింద న్నారు. రైతులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని రైతాంగం ఈ ఉద్యమాలు చేపడుతుందన్నారు. కార్యక్ర మంలో జిల్లా కౌలు రైతు సంఘం ఉపాధ్యక్షులు గంట లక్ష్మీపతి , సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, ఏపీ రైతు సంఘం మండల అధ్యక్షుడు కృష్ణమోహన్, రైతు వెంకట్రామిరెడ్డి, పెంచలయ్య, పుల్లయ్య తది తరులున్నారు.



నినాదాలు చేస్తున్న రైతులు

పోలీసుల తీరుపై హైకోర్టును ఆశ్రయిస్తా

ప్రజాశక్తి-కావలి: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సచివాలయాల ముట్టడికి ఇచ్చిన పిలుపునకు కావలి ఒకటో పట్టణ పోలీసులు ఓవరాక్షన్ చేశారని, అర్ధరాత్రి తన ఇంటికి వచ్చి నోటీసులు అందజేశారని, సంబంధించిన అధికారి సంతకం ,స్టాంపు లేకుండా ఇచ్చారని, పోలీసు అధికారులపై హైకోర్టులో చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నానని కావలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్,సీనియర్ న్యాయవాది చింతాలవెంకట్రావు తెలిపారు. గురువారం పట్టణంలో జర్నలిస్ట్ క్లబ్‌లో కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేకంగా పోలీసులు ఇచ్చిన నోటీసులపై చర్యలు చేపడతానని తెలిపారు. పోలీసులు నోటీసు ఇచ్చిన సమయంలో తీసిన ఫొటో కూడా ఉందన్నారు. నోటీసు ఇచ్చేటప్పుడు సీనియర్ న్యాయవాదిపై పెచ్చు క్రిమినల్ లాయర్‌కు పోలీస్ అధికారి సంతకం, స్టాంపు లేకుండా తప్పుడు తడకల నోటీసు ఇవ్వడం దేనికి నిదర్శనం? అన్నారు. కావలి నియోజకవర్గంలో కాంగ్రెస్,పార్టీకి సంబంధించినటువంటి ఎవరికీ నోటీసు ఇవ్వకుండా తనకే ఇవ్వడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు.జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలనకు ఈసంఘటన నిదర్శనం అన్నారు.జగన్మోహన్ రెడ్డి మెగా డీఎస్సీ ఇస్తానని చెప్పి దగా డిఎస్సి ఇచ్చారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలు మద్యపాన నిషేధం, మెగా డీఎస్సీ, సిపిఎస్ రద్దు ఏవి కూడా నెరవేర్చలేదన్నారు. ఈ ప్రభుత్వం దోచుకోవడం తప్ప ప్రజలను ఉద్ధరించింది ఏమీ లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి అభిమానులు ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి లేళ్లపల్లి సురేష్ బాబు, అనుముల శెట్టి వాసు, మహిళా అధ్యక్షురాలుమానస, ఈదూరు భాస్కరరావు, నాయకులు శ్రీనివాసులు, మధు, చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు


మాట్లాడుతున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి, కలెక్టర్

అభివృద్ధి పనులపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గంలోని పలు మండలాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు తెలిపిన అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి కలెక్టర్ ఎం హరినారాణయన్ కోరారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో ఆత్మకూరు నియోజకవర్గ రెవెన్యూ సమీక్ష సమావేశాన్ని నియోజకవర్గ వైసిపి రెవెన్యూ కో ఆర్డినేటర్లు, ప్రజాప్రతినిధులు, నియోజక వర్గంలోని తహశీల్దార్లు, ఆర్డీఓలతో కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ గత సమావేశాల్లో చర్చించిన రెవెన్యూ సమస్యలు, సాదాబైనామా, చుక్కల భూములు, నోషనల్ ఖాతాలు, అసైన్ మెంట్, సిజెఎఫ్ఎస్ టూ డికెటి పట్టాలు తదితర సమస్యల గురించి కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో తహశీల్దార్లు బదిలీ కావడంతో నూతనంగా వచ్చిన తహశీల్దార్లకు రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చూడాలని కోరారు. ఆత్మకూరు మండలం, కరటంపాడులో రెసిడెన్షియల్ పాఠశాల భవన మరమ్మతుల కోసం రూ.74 లక్షలు నిధులు మంజూరు చేయించాలని, వచ్చే విద్యాసంవత్సరంలో తరగతులు నిర్వహించేలా చూడాలని కోరారు. అదే విధంగా జగనన్న లే అవుట్లలో బోర్లు వేసిన కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు చేయించాలన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసేలా చూడాలన్నారు. వీటితో పాటు రెవెన్యూ సమన్వయ కమిటీ సభ్యులు తమ దృష్టికి తీసుకొచ్చిన వివిధ సమస్యలను కలెక్టర్‌కు వివరించి పరిష్కరించేలా చూడాలని కోరారు. స్పందించిన కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజాప్రతినిధులు తహశీల్దార్లు, ఆర్‌డిఒలు దృష్టికి తీసుకొచ్చిన రెవెన్యూ సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న తహశీల్దారు ఎన్నికల కోడ్ విడుదలయ్యే వరకు సాధారణ మండల సమస్యలను పరిష్కరించేలా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు తెలిపిన సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైతే క్షేత్ర పర్యటన చేసి నివేదికలను ఆర్‌డిఒకు అందచేయాలని, ఇంకా పరిష్కారం కాకుండా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ మధులత, రెవెన్యూ అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ కాలువ పూడికతీత పనులు

ప్రజాశక్తి-కావలి:పట్టణం ట్రంకు రోడ్‌లో గాంధీజీ బొమ్మ వద్ద నుంచి శ్రీ పొట్టి శ్రీరాములు బొమ్మ వరకు డ్రెయినేజీ మురుగు నీరు నిలబడంతో అక్కడ స్థానికులు, వ్యాపారస్తులు నెల్లూరు జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు 30 వార్డ్ ఇన్‌ఛార్జి కనుమర్లపూడి వెంకటనారాయణ కి తెలిపారు. ఈ విషయాన్ని కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఎంఎల్ఎ వెంటనే స్పందించి వెంటనే డ్రెయినేజీ పనులు మొదలు పెట్టాలని కమిషనర్ ని ఆదేశించారు.కొంత సమయం తర్వాత ఎంఎల్ఎ మున్సిపల్ అధికారులతో కలిసి డ్రెయినేజీ పూడికతీత పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు వెంకట నారాయణ మాట్లాడుతూ ఈ డ్రెయినేజీ కాలువ వలన నీళ్లు నిలబడి వ్యాపారస్తులు షాపులకు దుర్వాసన వెదజల్లుతోందని తెలిపారు. వెంటనే ఎంఎల్ఎ స్పందించి డ్రెయినేజీ పూడిక తీతకు కమిషనర్ ని ఆదేశించారు. కమిషనర్ శ్రవణ్ వెంటనే మున్సిపాలిటీ సిబ్బందిని పెట్టి పనులు చేర్పించడంతో అక్కడ వ్యాపారస్తులు, ప్రజల తరపున ఎంఎల్ఎకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-కావలిరూరల్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని విఎస్‌యు కళాశాల ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.సుశీల తెలిపారు. యూనిట్ -1, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన సిరిపురం గ్రామంలో ఈ నెల 16 నుంచి 22 వ తేదీ వరకు ఏడు రోజుల పాటు ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ క్యాంప్ ను నిర్వహించారు. ఈ స్పెషల్ క్యాంప్ లో భాగంగా గ్రామంలోని సచివాలయ సిబ్బంది తో మొదటి రోజు కార్యక్రమం ప్రారంభించి గ్రామంలో అంటు వ్యాధుల నివారణ, పరిశుభ్రత ప్రాముఖ్యత, ఓటు విలువ, ఓటు హక్కు వినియోగం వంటి విషయాల పై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వైసిపి గౌడ సంఘం రాష్ట్ర నాయకులు నాయుడు రాంప్రసాద్, దయాకర్ నాయుడు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.



'వేమిరెడ్డి'ని కలిసిన చెంచలబాబు

ప్రజాశక్తి-ఉదయగిరి: రాజ్యసభ సభ్యులు వైసిపి జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని మాజీ జెడ్‌పి చైర్మన్ టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పి. చెంచలబాబు యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి పార్టీలోకి ఆహ్వానించారు. గురువారం నెల్లూరు లోని రాజ్యసభ సభ్యులు వైసిపి జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కలిసి సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యసభ సభ్యత్వానికి జిల్లా వైసీపీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన సందర్భంగా ప్రభాకర్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించామన్నారు. తెలుగుదేశం పార్టీలోకి తమలాంటి నిస్వార్థ ప్రజా నాయకులు రావాలని కోరారు.


సన్మానిస్తున్న దృశ్యం

సిఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :మండలంలోని ఆరవీడు జంగాలపల్లి గ్రామానికి చెందిన తలచీరు సుబ్బమ్మ అనే వృద్ధురాలికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.75వేల చెక్కును గురువారం స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రజా ప్రతినిధులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ ద్వారా అనేక వ్యాధులకు వైద్యసేవలు అందిస్తూనే ఆరోగ్యశ్రీ వర్తించని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందచేస్తున్నారని వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రం సర్వతోముఖాభివద్ధి సాధిస్తుందని, మళ్లీ జగనన్న ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య వైసిపి పట్టణ అధ్యక్షులు, అల్లా రెడ్డి ఆనంద్ రెడ్డి రూరల్ మండల కన్వీనర్ జితేంద్ర నాగ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్, కౌన్సిలర్, చెరుకూరు కామాక్షయ్య నాయుడు, సయ్యద్ జమీర్, హరి కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విలేకరిపై దాడి అమానుషం

ప్రజాశక్తి-కావలి:ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా రాప్తాడులో ముఖ్యమంత్రి పాల్గొన్న సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ మురళీకృష్ణ పై వైసిపి మూకలు అత్యంత అమానుషంగా చేసిన దాడిని ప్రజాస్వామ్యకు హక్కుల పరిరక్షణ వేదిక ఖండించింది. దాడికి బాధ్యులైన వైసిపి మూకలను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని గురువారం కావలి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేసింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కావలి ఇన్‌ఛార్జి చింతాల వెంకట్రావు మాట్లాడుతూ విలేకరులపై దాడులు చేయడం ప్రజాస్వామ్య దేశంలో సరికాదన్నారు. తక్షణమే దాడికి పాల్పడ్డవారిని అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో మరలా ఇటువంటి సంఘటన జరక్కుండా చూడాలన్నారు.కార్యక్రమంలో కరవది భాస్కర్, సిపిఐ నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, నాగరాజు, నాగార్జున, తోట చరణ్, దమ్ము దుర్గా బాబు పాల్గొని మాట్లాడారు.

రైతులపై కాల్పులు జరపడం దుర్మార్గం

ప్రజాశక్తి-కావలిరూరల్:రైతులు మద్దతు రేటు కోసం పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్న రైతులపై పోలీసులు దారుణంగా జరిపిన కాల్పులను ఖండిస్తూ గురువారం స్థానిక శివరామ సుబ్బయ్య భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు టి మాల్యాద్రి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మద్దతు రేటుకు పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో రైతులు ఆందోళన చేస్తున్న సందర్భంలో పంజాబ్ రాష్ట్రంలోని పట్టిందా జిల్లా యువరైతు శుభ కరణ్ సింగ్ 21 సంవత్సరాలు పోలీసులు జరిపిన దారుణమైన కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయారన్నారు. అనేకమంది రైతులకి బుల్లెట్లు గాయాలయ్యాయని తెలిపారు. వెంటనే రైతులకు మద్దతు రేటును చట్టబద్ధత చేసి అమలు జరపాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కావలి మండల అధ్యక్షులు వేముల సీతారామయ్య, మండల కార్యదర్శి ఎం రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


సరుకులను పంపిణీ చేస్తున్న దృశ్యం

నిత్యావసర వస్తువులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

సంయుక్త సేవా సంస్థ సభ్యుల సహకారంతో గురువారం పట్టణంలో ఆరుగురు వికలాంగులకు, వద్దులకు నిత్యావసర వస్తువులు, బియ్యాన్ని వారి ఇళ్లకే వెళ్లి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సంస్థ సభ్యులు ఎంవిఎన్ ప్రసాదరావు మాట్లాడుతూ వికలాంగులకు వారి ఇళ్లకు వెళ్లి నిత్యావసర వస్తువులు బియ్యం అందజేయాలనే ఉద్దేశంతో నేడు స్వయంగా వెళ్లి అందజేయడం జరిగిందని తెలిపారు. నిరుపేదలకు నిత్యావసర వస్తువులు బియ్యం అందజేయడం కోసం సహాయం అందజేసిన సంయుక్త సేవా సంస్థ సభ్యులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా మని తెలిపారు. కార్యక్రమంలో సంస్థవ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, సభ్యులు పాల్గొన్నారు.



డివిఎస్‌ను సందర్శించిన ల్యాంకో గ్రూప్ ప్రతినిధి

ప్రజాశక్తి-కావలి

డి.బి.ఎస్.ఇంజనీరింగ్, కళాశాలను గురువారం లాంకో గ్రూప్ ప్రతినిధి సందర్శించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీ రింగ్ విద్యార్థులకు 'ఖతార్' లో మంచి వార్షిక వేతనంతోఉద్యోగ అవకా శాలు ఉన్నాయని తెలియజేశారు. ఈసందర్భంగా కళాశాల సెక్రటరీ డాక్టర్ దామిశెట్టి బాల సురేష్ బాబు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో సాంకేతిక విద్యకు విపరీతమైన ఆదరణ ఉన్న ఖతార్ దేశం నుండి లాంకో గ్రూప్ ప్రతినిధి తమ కళాశాలను సందర్శించటం హర్షించ తగిన విషయమని ఉద్ఘాటించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.వి. రావుకి నూరు శాతం ఉద్యోగ కల్పనే లక్ష్యంగా పని చేస్తుందని,ప్రతి విద్యార్థికీ మంచి వార్షిక వేతనం తో ఉద్యోగాలు కల్పించడం తమ కర్తవ్యంగా భావిస్తామని తెలియజేశారు.కార్యక్రమంలో కళాశాల పరిపాలన అధికారి జి.రమేష్ బాబు, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రిస్టియన్స్ ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గంలోని క్రిస్టియన్స్ సోదరుల ఆత్మీయ సమావేశంలో కావలి శాసన సభ్యులు రామిరెడ్డిప్రతాప్ కుమార్ రెడ్డి నివాసంలో గురువారం కావలి టౌన్, కావలి రూరల్ మండలం, బోగోలు మండలం, దగదర్తి మండలం సంబంధించి క్రిస్టియన్ సోదరులు, సోదరీమణులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసు పాటలతో ఆత్మీయ సమావేశ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ప్రత్యేకప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్లు విన్సెంట్, రతన ప్రసాద్, రక్షణ బాబు, షాన్ కుమార్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

25న జిల్లా కబడ్డీ పురుషుల జట్టు ఎంపిక

ప్రజాశక్తి-కోవూరు

70వ అంతర్ జిల్లాకబడ్డీ పురుషుల చాంపియన్ షిప్ టోర్నమెంట్ మార్చ్8,9,10 తేదీలలో జిల్లాలోని కోవూరు మండలం, పడుగు పాడు డిగ్రీ కళాశాల జరుగునని జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి జి విజయ నందం, ఉపాధ్యక్షులు పి డేవిడ్ జాన్సన్ ఒక ప్రకటనలో తెలిపారు. పై పోటీల్లో పాల్గొనే జిల్లా కబడ్డీ పురుషుల జట్టును 25 సాయంత్రం నాలుగు గంటలకు ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడాకారులు 85 కిలో లోపు బరువు ఉండాలని ఆధార్ కార్డుతో హాజరుకావాలని తెలిపారు.

మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం దుర్మార్గం

ప్రజాశక్తి-ఉదయగిరి

వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం దుర్మార్గమైన చర్య అని రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య విమర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మాటల్లో దిగడం వల్ల వ్యవసాయాన్ని పూర్తిగా దివాలా తీసే దానికి కేంద్ర ప్రభుత్వం పనికట్టుకుని ఉందన్నారు. రైతులపై ఇలాంటి దుర్మార్గమైన చర్యలు చేపడుతున్న కేంద్ర ప్రభుత్వానికి అధికారం ప్రతిపక్షం కుమ్మక్కై రాష్ట్రంలో ఉండబడిన వ్యవసాయాన్ని దివాలా తీసే పద్ధతిలో కొనసాగిస్తున్నారని మండిపడ్డారు.

విగ్రహ ప్రతిష్ఠ

ప్రజాశక్తి-సంగం

మండలంలోని దువ్వూరు గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్ఠ భూమి పూజ శంకుస్థాపన నిర్వహించడం జరిగింది. విగ్రహం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

ప్రజాశక్తి-సంగం

పశువులకు సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వెటర్నరీ ఏడి డాక్టర్ జయ చంద్ర రైతులకు సూచించారు. స్థానిక పశు వైద్య కేంద్రంలో వెటర్నరీ డాక్టర్ సురేష్ బాబు పశు విజ్ఞాన బడి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెటర్నరీ ఏడి డాక్టర్ జయ చంద్ర పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు.పశువుల బీమా,పెయ్య దూడల పెంపకం పై వారికి అవగాహన కల్పించారు.పశువులకు సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సచివాలయం ఏ హెచ్ ఏ గణేష్, రైతులు పాల్గొన్నారు.

తహశీల్దార్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-వరికుంటపాడు

తహశీల్దార్‌గా అరుణాదేవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీలో భాగంగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఆళ్ల చంద్ర రెడ్డి కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిఏఓగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అదే కార్యాలయం నుంచి డిఎఓ గా పనిచేస్తున్న అరుణాదేవి బదిలీపై వచ్చినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల విజయవంతం అయ్యేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. నూతన బాధ్యతలు స్వీకరించిన తహశీల్దారును సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

గ్రామాల్లో గుప్పు.. గుప్పు..!


పల్లెల్లో జోరుగా గంజాయి విక్రయాలు - మత్తుకు బానిసవుతున్న యువత

ప్రజాశక్తి వలేటివారిపాలెం : మండలంలోని చుండి, అంకభూపాలపురం, వలేటివారి పాలెం, పోలినేనిపాలెం, గరుకుపాలెం, కాకర్లవారిపాలెం, తదితర గ్రామీణ ప్రాంతాలలో గంజాయి విక్రయాలు జోరుగా జరుగుతున్నట్లు ప్రచారం సాగుతోంది. కొందరు అక్రమార్కులు కలిగిరి నుంచి తీసుకొచ్చి కొండాపురం, లింగసముద్రం వలేటివారిపాలెం, కందుకూరు మండలాలల్లో గుట్టుచప్పుడు కాకుండా నిర్వాహకులకు అందజేస్తునట్లు తెలుస్తుందిజ గంజాయి నిర్వాహకులు కళాశాలలు, హైస్కూల్ విద్యార్థులు యువతనే ప్రధాన లక్ష్యంగా చేసుకొని గంజాయి అమ్మకాలు చేపడుతున్నట్లు సమాచారం. గంజాయి పొడిని చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి రూ.50, రూ.100లకు విద్యార్థులకు, యువకులకు విక్రయి స్తున్నారు. గ్రామాలలో యదేచ్ఛగా గంజాయి లభ్యమవుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో 18 ఏళ్ళ వయస్సు నుండే ఒకరిని చూసి మరొకరు గంజాయి మత్తుకు అలవాటు పడుతున్నారు. యాచకులు గంజాయి మత్తుకు అలవాటు పడుతున్నారు. గ్రామాలలో బిక్షాటనకు వచ్చే యాచకులు సైతం గంజాయి ఎక్కడ పడితే అక్కడ బహిరంగంగానే తాగుతున్నారు. విద్యార్థులు, య వకలు గంజాయి త్రాగి వికతి చేష్టలతో ప్రవర్తిస్తున్నారు. గంజాయిని నియంత్రించడంలో పోలీసులు సరైన నిఘా ఏర్పాటు చేయడం లేదని ప్రజలలో ఆరోపణలు వినిపిస్తున్నాయి. చుండి మోడల్స్కూల్లో చదివే విద్యార్థులు గంజాయి మత్తుకు బానిసలవుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థులు పాటశాలకు వెళ్లకుండా పరిసర ప్రాంతాల్లో గంజాయి తాగుతున్నట్లు తెలుస్తుంది. మరికొంత మంది విద్యార్థులు గంజాయి త్రాగి పాటశాలకు వెళ్తునట్లు సమాచారం. విద్యార్థులు సిగిరెట్ పోడిని తీసివేసి అందులో గంజాయి పొడిని నింపి తాగుతున్నారు.



మత్తుకు మానిసవుతున్న యువత

తన బంగారు భవిష్యత్తును యువత గంజాయికి అలవాటు పడి ఛిద్రం చేసుకుంటోంది. తక్కువ ధరతో ఎక్కువ మత్తు ఇవ్వడంతో యువత గంజాయి మత్తుకు ఆకర్షిలవుతున్నారు. యుక్త వయసులో విద్యార్థులు, యువకులు మత్తు పదార్తాలకు బానిసలుగా మారి జీవితాలు నాశనం చేసుకుంటూ సర్వం కోల్పోతున్నారు. ఇప్పటికైనా సంభందిత అధికారులు గంజాయి విక్రయాలపై ప్రత్యేక నిఘా పెట్టిన నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



అవార్డులు అందజేత

ప్రజాశక్తి-అల్లూరు

మండల కేంద్రమైన అల్లూరులో గురువారం సేవా మిత్ర పురస్కారం కార్యక్రమాన్ని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు,ఈ కార్యక్రమంలో 1 సచివాలయం రెండో సచివాలయం మూడో సచివాలయం నాలుగు సచివాలయం పరిధిలోని మూడు రకాల సేవా మిత్ర ,సేవారత్న, సేవా వజ్ర, అవార్డులను ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అందజేశారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన పథకాలు ప్రజలకు గుర్తు చేయాలని తిరిగి మళ్లీ జగనన్న ప్రభుత్వమే వస్తుందని ప్రజలకు మరెన్నో పథకాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నీలం సాయికుమార్ ,ఎంపీపీ శశిరేఖ, ఎంపీడీఓ వి జ్యోతి, తహశీల్దార్, పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్, నగర పంచాయతీ కమిషనర్ ఫణి కుమార్, నాయకులు, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

'విపిఆర్' ఆత్మ విమర్శ చేసుకోవాలి

మల్లి నిర్మల, వైసిపి మహిళా నేత

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నెల్లూరు పట్టణ అభ్యర్థిగా మైనారిటీ వర్గానికి చెందిన వ్యక్తికి వైసిపి పట్టణ అభ్యర్థిగా నియమించడం ఇష్టం లేక పార్టీని వీడడం ఎంతవరకు సమంజసమని మల్లి నిర్మల ప్రశ్నించారు. గురువారం స్థానిక వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వైసిపిలో ఎంతో ఉన్నత పదవులు అనుభవించి ఇప్పుడు పార్టీకి రాజీనామా చేయడంపై జిల్లా ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడు లాంటి వారు మీరు టిడిపిలో కి వెళ్లాలని చూస్తున్నారని అదే జరిగితే సమాజంలో మీపై ఉన్న గౌరవాన్ని కోల్పోతారని హితవు పలికారు. మీతో పాటు మీ సతీమణి కూడా పార్టీలో అత్యున్నత పదవులు జగన్మోహన్ రెడ్డి కట్టబెట్టారని ఆ విషయాన్ని మరిచి ఇప్పుడు పార్టీని వీడాలనుకోవడం నీ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 70 శాతం మంది ప్రజలు జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు అందుకున్నారని వారంతా మా పార్టీ వెంట ఉన్నారని జగన్మోహన్ రెడ్డి ప్రజలను నమ్ముకున్నారని కొంతమంది నాయకులు నమ్మి రాజకీయం చేయట్లేదని ఆమె తెలిపారు. ఇలాంటి నాయకులు ఎంతమంది పార్టీని వీడిన వచ్చిన నష్టం ఏమీ లేదని పాత నీరు పోతే కొత్త నీరు వస్తుందని కొత్త తరం నాయకులను జగన్మోహన్ రెడ్డి తయారు చేసుకుంటారన్నారు. రాబోవు ఎన్నికలలో నెల్లూరు జిల్లా ప్రజలు విపిఆర్ కి తగిన బుద్ధి చెబుతారన్నారు. ఆయనకు ఎన్నికలలో భంగపాటు తప్పదన్నారు. బాబు ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలందరూ జగన్ వెంట ఉన్నారని మా నాయకుడును అత్యధిక మెజారిటీతో గెలుపొంది మరలా తిరిగి ముఖ్యమంత్రిగా జగన్ ప్రమాణ స్వీకారం చేస్తారని దీమా వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న మల్లి నిర్మల

ప్రచారం జోరు..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నెల్లూరు రూరల్ పరిధిలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కుటుంబీకులు ప్రచారం హోరెత్తిస్తున్నారు. ప్రతి ఇంటికీ తిరిగి, ప్రతి ఓటరు ను పలకరిస్తూ సైకిల్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తూ ముందుకు సాగుతున్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గం, టిడిపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, చంద్రబాబు నాయుడు, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. ప్రజలనుంచి మంచి స్పందన లభించిందన్నారు. నిరంతరం ప్రజాసేవలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఉన్నారని ఆదరిస్తే మరిన్ని సేవలు అందిస్తారన్నారు. నిత్యం ప్రజల శ్రేయస్సు కోరే నాయకుడని అటువంటి వ్యక్తిని గెలిపించుకుని తీరుతామని ప్రజలు తెలుపుతున్నారన్నారు

'వేమిరెడ్డి' వ్యవహార శైలి సరికాదు

వైసిపి మైనారిటీ నాయకులు

ప్రజాశక్తి -నెల్లూరు

ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వ్యవహార శైలి నెల్లూరులో ముస్లిములు రాజకీయంగా అభివృద్ధి చెందకూడదనే రీతిలో ఉందని పలువురు ముస్లిముల నాయకులు విమర్శించారు. నెల్లూరు నగరంలోని కోటమిట్ట షాదీమంజిల్‌లో మైనారిటీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజాహుస్సేని, నాయకులు అసిఫ్ పాషా, షేక్ సిద్దిక్, మౌలానా అజీజ్, జియా ఉల్ హక్‌లు విలేకర్లతో మాట్లాడారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైసిపి స్థాపించినప్పటికీ నుంచి అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందాలన్న ల లక్ష్యంతో అందరికీ సముచిత స్థానం కల్పిస్తున్నారన్నారు. ముస్లిముల కోరిక మేరకు రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ముస్లిములకు ఏడు అసెంబ్లీ స్థానాలు ఇచ్చారన్నారు. ఈ నేపథ్యంలో నెల్లూరు నగరంలో ఓ సామాన్య వ్యక్తి ఖలీల్‌కు సిఎం ప్రాధాన్యం ఇస్తే ఎంపి వేమిరెడ్డి ఎందుకు ధిక్కరిస్తున్నారని ప్రశ్నించారు. గతంలో ముగ్గురు వైసిపి ఎంఎల్ఎలు వెళ్లిపోతే ఏమీ మాట్లాడని వేమిరెడ్డి ఇప్పుడు ముస్లిములకు సీటు ఇస్తే ఆక్రోశం వెల్లగక్కడం విడ్డూరంగా ఉందన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు కరిముల్లా, మైనారిటీ నాయకులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి ముస్లిం మైనారిటీ నాయకులు